# praatahsmaraNa stoatrama - ప్రాత:స్మరణస్తోత్రమ్

| | Meaning |
|---|---|
| ప్రాత: స్మరామి హృది సంస్ఫురదాత్మతత్త్వం<br>సచ్చిత్సుఖం పరమహంసగతిం తురీయమ్\|\|<br><br>యత్స్వప్నజాగర సుషుప్తమవైతి నిత్యం<br>తద్ బ్రహ్మ నిష్కలమహం న చభూతసంఘ:\|\| 1 | సచ్చిదానందరూపము, మహా యోగులకు శరణ్యము, మోక్ష మునిచ్చునదీ అగు ప్రకాశవంతమైన ఆత్మతత్త్వమునుప్రాత: కాలమునందు నా మదిలో స్మరించుచున్నాను. ఏబ్రహ్మస్వ రూపము స్వప్నము, జాగరణ, సుషుప్తి అనువాటినితెలుసు కొనుచున్నదో, నిత్యమూ, భేదము లేనిదీ అగు ఆ బ్రహ్మనేనే. నేను పంచభూతముల సముదాయము కాదు. |
| ప్రాతర్భజామి చ మనోవచసామగమ్యం<br>వాచోవిభాన్తి నిఖిలా యదనుగ్రహేణ<br><br>యంనేతినేతి వచనై: నిగమా అవోచు -<br>స్తం దేవదేవమజమచ్యుతమాహురగ్ర్యమ్\|\| 2 | మనస్సునకు,మాటలకు అందని ఆ పరబ్రహ్మను ప్రాత:కాల మునందు సేవించుచున్నాను. ఆయన అనుగ్రహము వల్లనే సమస్తవాక్కులు వెలుగొందుచున్నవి. వేదములు "నేతి" "నేతి"<br>(ఇదికాదు,ఇది కాదు) అను వచనములచే ఏ దేవుని గురించి చెప్పుచున్నవో,జనన మరణములు లేని ఆ దేవ దేవునే అన్ని టికంటే గొప్పవాడుగా పండితులు చెప్పిరి. |
| ప్రాతర్నమామి తమస: పరమర్కవర్ణం<br>పూర్ణం సనాతనపదం పురుషోత్తమాఖ్యమ్\|<br>యస్మిన్నిదం జగదశేషమశేషమూర్తౌ<br>రజ్జ్వాం భుజఙ్గమ ఇవ ప్రతిభాసితం వై\|\| 3 | అజ్ఞానాంధకారము కంటే వేరుగా సూర్యుని వలే ప్రకాశించు పూర్ణస్వరూపుడు,సనాతనుడు,అగు పురుషోత్తమునిప్రాత:కా లము నందు నమస్కరించుచున్నాను.అనంతస్వరూపుడగు ఆయన యందే ఈ జగత్తంతయూ తాడులో సర్పము వలేకన బడుచున్నది. |
| శ్లోకత్రయమిదం పుణ్యం లోకత్రయవిభూషణమ్\|<br>ప్రాత:కాలే పఠేద్యస్తు సగచ్ఛేత్పరమం పదమ్\|\| 4 | మూడులోకములను అలంకరించునవి,పుణ్యకరములు అగు ఈశ్లోకములను ఎవడైతే ప్రాత:కాలము నందు పఠించునో వా డుమోక్షమును పొందును. |